క్లుప్తంగా

గజ్జలమ్మ ఆలయంలో పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. మహారాష్ట్రలోని ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి నైవేద్యాల ను సమర్పించారు. తలనీలాలు అర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆ ధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

నేడు ప్రజావేదిక

బాసర: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అశోక్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 10 పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో సామాజిక త ని ఖీలు నిర్వహించామన్నారు. తనిఖీలో గుర్తించిన అంశాలను ప్రజావేదిక ద్వారా బహిర్గ తం చేయనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఒకరు మృతి


రమేశ్(ఫైల్)

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన కాశవేని రమేశ్(38) అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ర మేశ్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గతంలో పెంబి ఆర్‌ఐగా, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు పీఏగా పని చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

31న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

భైంసాటౌన్: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31న నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి విలాస్ తెలిపారు. ఈ మేరకు అన్ని యూనియన్ కార్యాలయాల్లో జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జిల్లా కార్యదర్శి పెండరి ముత్యం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శివాజీ, లక్ష్మణ్, గంగాధర్, విఠల్, సోమేశ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీలు ఏర్పాటు


సిమెంట్ బెంచీల వద్ద ముత్యం, తదితరులు

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్‌లో తన తాత–నానమ్మ ఈర్ల ముత్తన్న–భూదేవి జ్ఞాపకార్థం ఈర్ల ముత్యం గ్రామంలో ఐదు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయించారు. రూ.17వేల విలువైన ఐదు బెంచీలను గ్రామంలోని బస్టాండ్, శివాజీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసినట్లు ముత్యం పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ ఎక్స్ రోడ్డు నుంచి బామ్ని(బి), అంబకంటి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు బామ్ని(బి) వీడీసీ సభ్యులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని దేగాంలోని తన నివాసంలో సన్మానించారు. క దేవోళ్ల పోశెట్టి, దేవేందర్, వీడీసీ సభ్యులు సాయిదత్తు, నారాయణ, వినాయక్, సాయినాథ్, భోజన, గంగన్న పాల్గొన్నారు.

విఠలేశ్వర మందిరంలో చోరీ


హుండీని పరిశీలిస్తున్న ఎస్సై రవీందర్

కుభీర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర మందిరంలో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. దొంగలు హుండీని పగులగొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లారని ఆలయ కమిటీ అధ్యక్షుడు పెంటాజి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై పి.రవీందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితుడు మహారాష్ట్రలోని దివిసి గ్రామానికి శివరాంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అతని వద్ద నుంచి రూ.4500 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న తాళసప్తాహం

కుభీర్: మండలంలోని పార్డి(కె) గ్రామ రాజరాజేశ్వర ఆలయంలో తాళసప్తాహం కొనసాగుతుంది. బుధవారం వేడుకలు ప్రారంభం కాగా రోజు ఆలయంలో అన్నదానం చేస్తున్నారు. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలు, బుధవారం బండార నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

యాసంగి సాగుకు సన్నద్ధం

- ప్రణాళిక సిద్ధం చేసిన వ్యవసాయశాఖ
- ఇప్పటికే ప్రారంభమైన పనులు
- సబ్సిడీపై విత్తనాలు అందించాలంటున్న రైతులు
- జిల్లాలో 2.82 లక్షల ఎకరాల్లో పంటల సాగు


హిప్నెల్లిలో భూమిని సిద్ధం చేస్తున్న రైతు

తానూరు: వానాకాలం సీజన్ ముగుస్తుండటంతో జిల్లా రైతులు యాసంగి సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించిన కోతలు చివరిదశకు చేరాయి. కొన్నిచోట్ల దిగుబడులు చేతికొచ్చాయి. దీంతో రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే పనుల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు యాసంగిలో సాగు చేసే పంటల వివరాలతో కూడిన ప్రణాళికను వ్యవసాయశాఖ రూపొందించింది. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టింది. ఈసారి ఆరుతడి పంటలు ఎక్కువ సాగవుతాయని వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

వర్షాకాలంలో..

జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో ఈసారి వానాకాలంలో 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, 1.10 లక్షల ఎకరాల్లో సోయా, 1.25 లక్షల ఎకరాల్లో వరి, 20వేల ఎకరాల్లో మొక్కజొన్న, 4వేల ఎకరాల్లో కంది, ఇతర పంటలను రైతులు సాగు చేశారు. తొలుత ఆశాజనకంగా ఉన్న పంటలు భారీవర్షాలకు దెబ్బతిన్నాయి. కనీస దిగుబడులు రాకపోవడంతో యాసంగిలోనైనా సాగు చేసే పంటలతో ఆదాయం పొందేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

యాసంగిలో..

ఈసారి యాసంగిలో 1.10 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.05 లక్షల ఎకరాల్లో వరి, 60వేల ఎకరాల్లో శనగ, 5వేల ఎకరాల్లో కుసుమ, రెండు వేల ఎకరాల్లో ఇతర పంటలు.. మొత్తం 2.82 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తారని వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటికే సోయా పంట కోతలు 90శాతం వరకు పూర్తికాగా.. పక్షం రోజుల్లో వరికోతలు పూర్తికానున్నాయి. నీటి వసతి ఉన్న రైతులు మొక్కజొన్న, కుసుమ తదితర పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. భైంసా డివిజన్‌లోని తానూరు, భైంసా, కుభీర్, బాసర, కుంటాల మండలాల్లో శనగ, మొక్కజొన్న, పెద్దజొన్న, వేరుశనగ, గోధుమ పంటలు.. నిర్మల్, ఖానాపూర్ డివిజన్లలో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువడంతో చెరువులు, ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.

విత్తనాలు సిద్ధం..

ఇప్పటికే 80 శాతం మంది రైతులు శనగ, మొక్కజొన్న, కుసుమ, వేరుశనగ విత్తనాలను తెచ్చుకున్నారు. గత ప్రభుత్వం సబ్సిడీ ఎత్తేయడంతో విత్తనాలపై సబ్సిడీ ఎత్తేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం 25 కిలోల శనగ విత్తనాల బస్తా రూ.2300 ఉండగా గతంలో సబ్సిడీపై రూ.1,100 కే అందించేవారు. ఇప్పటికే భైంసా డివిజన్‌లోని తానూరు, కుభీర్, బాసర, భైంసా, ముధోల్ మండలాల్లో రైతులు పంటలు వేసుకోవడంలో బిజీబిజీగా గడుపుతున్నారు.

రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించాలి..

గతంలో వ్యవసాయ విస్తరణాధికారులు తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లోని రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించి ఏయే పంటలు సాగు చేయాలో అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్‌లో ఏయే పంటకు డిమాండ్ ఉంటుంది.. ఏయే భూముల్లో ఎలాంటి పంటలు పండుతాయో వివరించాలని పేర్కొంటున్నారు.

అవగాహన కల్పిస్తాం

యాసంగి సాగులో పాటించాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో ఏఈవోలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తాం. రైతులు సైతం ఏవైనా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలి.

– అంజిప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

సూచనలు ఇవ్వాలి



యాసంగిలో ఎలాంటి పంటలు సాగు చేస్తే మేలు జరుగుతుందో వ్యవసాయాధికారులు.. రైతులకు అవగాహన కల్పించాలి. రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించి పంటల సాగు, తెగుళ్ల నివారణకు సలహాలు, సూచనలు అందించాలి.

– కిరణ్, కోలూరు

విత్తనాలు అందించాలి



గతంలో మాదిరి ప్రభుత్వం శనగ విత్తనాలను స బ్సిడీపై అందించాలి. ప్ర స్తుతం శనగ, పెద్దజొన్న వి త్తనాలను మహారాష్ట్ర నుంచి అధిక ధరలకు తెచ్చుకుంటున్నాం. సరిపడా విత్తనాలు, ఎరువులను సిద్ధం చేయాలి.

– నర్సయ్య, ఉమ్రి(కే)

మహనీయులను ఆదర్శంగా తీసుకోండి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్


వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్: మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ముధోల్‌లో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో భగత్‌సింగ్ విగ్రహం, గాంధీచౌక్ వద్ద అన్నాభావు సాఠే విగ్రహం, మహాలక్ష్మి ఆలయం వద్ద స్వామి వివేకానందుడి విగ్రహాలను విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. అంతకుముందు భగత్‌సింగ్‌చౌక్ నుంచి ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముధోల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రమేశ్, గౌరవ అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, హిందూ వాహిని అధ్యక్షుడు సారథి రాంకీ, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, బీజేపీ నాయకులు తాటివార్ రమేశ్, మాజీ జెడ్పీటీసీ నర్సాగౌడ్, రుమొల్ల సాయి, వి.ప్రవీణ్, సతీశ్, కదం సంతోష్, వరగంటి జీవన్, ధర్మపురి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, ముధోల్ హిందూ ఉత్సవ కమిటీ, హిందూ వాహిని ముక్తపూర్‌శాఖ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

భైంసాటౌన్: భైంసా ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సిందే ఆనంద్‌రావుపటేల్‌ను ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బీజేపీ నాయకులు భీంరావు, రమేశ్, పండిత్‌రావు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచాలన్


సంచాలన్‌లో పాల్గొన్న కార్యకర్తలు


రోడ్డుపై ర్యాలీ తీస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

ఖానాపూర్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శత వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఖానాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచాలన్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఖానాపూర్ ఖండ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రధాన వీధుల గుండా ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అంతకముందు భగవత్ ధ్వజం ఎగురవేసి ప్రణామం చేశారు. ఈసందర్భంగా వక్త, విభాగ్ ప్రచారక్ నర్ర వెంకటశివకుమార్, ముఖ్య అతిథి, జిల్లా కార్యవాహ బొడ్డుల అశోక్ కుమార్ మాట్లాడారు. హిందూ సమాజాన్ని జాగృతం చేసి.. హిందూ సంఘటనే ధ్యేయంగా త్యాగభావంతో ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తుందన్నారు. ర్యాలీకి వందలాది మంది కార్యకర్తలు తరలిరాగా.. ప్రజలు వారికి పూలతో స్వాగతం పలికారు. అనంతరం నమస్తే సదావత్సలే మాతృభూమే గీతం అలపించి కార్యక్రమం ముగించారు. ఖానాపూర్ ఖండ కార్యవాహ తిరునగరి శ్రావణ్‌కుమార్, జిల్లా పర్యావరణ ప్రముఖ్ పడాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన


ఆలయంలో అమ్మవారు

సోన్: మండలంలోని కూచన్‌పెల్లిలో శుక్రవారం దేవుడి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆర్మూర్ గురుస్వామి బల్యాపల్లి సుబ్బారావు బృందం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు నిర్వాహకులు, వీడీసీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన వేడుకల్లో దేవుడి ప్రతిమ, నవగ్రహాలు, గణపతి, నంది లింగం విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. చివరిరోజు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు సురేందర్‌రెడ్డి, మోహినొద్దీన్, తోట సాయన్న, నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీ నివాస్ వేర్వేరుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చే శారు. అనంతరం గ్రా మస్తులు వారిని సన్మానించారు. మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

నేటి సదస్సుకు తరలిరావాలి

ముధోల్: ఆదిలాబాద్‌లో సోమవారం నిర్వహించే బీసీ కులగణన అవగాహన సదస్సును విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గురుప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర బీసీ కమిషనర్ వస్తారని.. బీసీ ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

బీజేపీ సభ్యత్వ నమోదు


మాట్లాడుతున్న రాంనాథ్

దస్తురాబాద్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయలంలో ఆదివారం ఆఫ్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర సాయకులు రావుల రాంనాథ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారని.. ఆదివాసీ గూడేల్లో, సెల్ సిగ్నల్ లేనిచోట ఈనెల 30లోగా ఆఫ్‌లైన్ పద్ధతిన పార్టీ స భ్యత్వ నమోదు పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్, సత్తన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం


గురువులతో 2001-02 బ్యాచ్ విద్యార్థులు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జిల్లా పరి ష త్ ఉన్నత పాఠశాలలో 2001–02లో ప దోతరగ తి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ స మ్మేళనం ని ర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. 22 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో గురువులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయాలి


కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు

ఖానాపూర్: నిర్మల్‌లో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. మహాసభలకు రాష్ట్ర నాయకులు జ్యోతి, అడివయ్య, పలువురు హాజరవుతారన్నారు. 28న ర్యాలీ, బహిరంగసభ, 29న ప్రతినిధుల సభ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి నర్సయ్య, నాయకులు సుంచుల నారాయణ, బోసు భూమన్న, లక్ష్మి, పానగంటి నరేశ్ తదితరులున్నారు.

దిగంబర్ మాశెట్టివార్‌కు నివాళి


అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్, ఐకేరెడ్డి, విఠల్‌రెడ్డి, నారాయణ్‌రావుపటేల్

భైంసాటౌన్: ఉమ్మడి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు, భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ మాశెట్టివార్ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆదివారం పట్టణంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు పురాణబజార్‌లోని దిగంబర్ నివాసంలో పలువురు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు జి.విఠల్ రెడ్డి, బి.నారాయణ్‌రావు పటేల్, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బీఆర్‌ఎస్ నాయకులు విలాస్ గాదేవార్ తదితరులు పాల్గొని వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

భైంసారూరల్: మండలంలోని చింతల్‌బోరి గ్రామానికి చెందిన సొనారి గంగాధర్ (42) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్సై మారుతి కథనం ప్రకారం.. గంగాధర్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. పేకాట ఆడుతూ ప్రతీరోజు ఇంట్లో గొడవపడేవాడు. నాలుగేళ్లుగా ఇతరుల వద్ద అప్పు చేసి పేకాట ఆడేవాడు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో ఉరివేసుకున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

దేగాంలో మహిళ..

భైంసారూరల్: పక్కింటి మహిళలు తరుచూ గొడవలు చేస్తుండటంతో తీవ్ర మనోవేదనకు గురైన బొగ్గుల సునీత(35) ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ కథనం ప్రకారం..మండలంలోని దేగాం గ్రామానికి చెందిన బొగ్గుల సునీత రోజు కూలీ పని చేస్తోంది. పక్కింట్లో ఉన్న చంద్రబాయి, ఆమె కూతుళ్లు రాణి, భోజవ్వ మూడు నెలలుగా సునీతతో గొడవపడుతున్నారు. అసభ్యపదజాలంతో దూషిస్తూ బూతులు తిట్టేవారు. మనస్తాపం చెందిన సునీత శనివారం ఊర చెరువులో దూకేందుకు వెళ్లగా.. భర్త పోతన్న గమనించి ఆమెను ఇంటికి తీసుకొచ్చాడు. ఆ విషయం పట్టించుకోవద్దని సర్దిచెప్పాడు. అయినా మనోవేదనకు గురైన సునీత అర్ధరాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా ఉరేసుకుంది. భర్త ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

‘ఉర్దూ మీడియంలో పోస్టును పునరుద్ధరించాలి’

భైంసాటౌన్: ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం జువాలజీ గెస్ట్ లెక్చరర్ పోస్టును పునరుద్ధరించాలని జమాతే ఇస్లామి భైంసా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో భాగంగా ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ లెక్చరర్ బదిలీ కా గా.. ఆయన స్థానంలో నిజామాబాద్‌కు చెందిన గెస్ట్ లెక్చరర్‌ను బదిలీ చేశారన్నారు. ఈ మేరకు కళాశాలలో ప్రిన్సిపాల్‌కు రిపోర్టు కూడా చేశారన్నారు. అనారోగ్య కారణాలతో వారంరోజులు సెలవు పెట్టి.. తిరిగి విధులకు హాజరు కాగా, సదరు పోస్టు కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు మీడియంలోకి బదిలీ అయినట్లు ప్రిన్సి పాల్ తెలిపారన్నారు. దీంతో ముధోల్‌లోని 80 మంది ఉర్దూ మీడియం విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని.. వెంటనే పోస్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ముబీన్ అహ్మద్, హాఫీజ్ ఖాన్, అజీజ్ ఖాన్, అబ్దుల్ అహద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షాహిద్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థికి సన్మానం

కుంటాల: మండలంలో విఠాపూర్ గ్రామానికి ఆలూరి రాణి–రాజు దంపతుల కుమారుడు జశ్వంత్ రెడ్డి ఇటీవల నీట్ ప్రవేశపరీక్షలో సత్తా చాటి ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. ఆదివారం గ్రామస్తులు విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గల్లాపురం లక్ష్మీరమేశ్, సీహెచ్ అశోక్, రవి, మహిపాల్‌రెడ్డి, డాక్టర్ భోజన్న, రాజశేఖర్ రెడ్డి, భోజారెడ్డి ఉన్నారు.

‘జగ్గారెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి’

కుంటాల: బీఆర్‌ఎస్ సోషల్ మీడియాపై హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెంటవార్ దశరథ్ డిమాండ్ చేశారు. ఆదివారం కల్లూరులో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో పడకంటి దత్తాద్రి, వంశీకృష్ణ, సాయిరాజ్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

సోన్: మండలంలోని న్యూబొప్పారంలో వీర హనుమాన్ డిజిటల్ సేవా కేంద్రంలో ఉచిత పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించినట్లు ఎన్‌జీఓ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. నవంబర్ 2021లో డిగ్రీ పూర్తి చేసినవారు వచ్చే నెల ఆరో తేదీలోగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పాస్‌ఫొటో, డిగ్రీ మెమో, ఓటరుఐడీ, ఆధార్ జిరాక్స్‌లు తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేందర్, కిషన్, సృజయ్, గంగాధర్, దినేశ్ తదితరులు ఉన్నారు

కుంటాల: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ సాయి సూర్యవంశీ పేర్కొన్నారు. ఆది వారం మండలంలోని ఓలాలో పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించి మాట్లాడారు.

108లో ప్రసవం

కుంటాల: మండలంలోని అందాకూర్ గ్రామంలో కల్యాణి అనే గర్భిణి ఆదివారం రాత్రి పురిటినొప్పులతో బాధపడగా కుటుంబసభ్యులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి అంబులెన్స్‌లో గర్భిణిని నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగ శిశువుకు జన్మనిచ్చినట్లు ఈఎంటీ శ్రీకాంత్, పైలట్ గజేందర్ పేర్కొన్నారు. అనంతరం వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించామని.. తల్లీ,బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వెల్లడించారు.

స్వాగత తోరణం


సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలోకి వెళ్లే ముందు ఏర్పాటు చేసిన స్వాగతం పలికే బోర్డు ఆహ్లాదం పంచుతోంది. బోర్డుకు ఇరువైపులా పూసిన కాగితం పూలు గ్రామంలోకి వచ్చే వారికి స్వాగతం పలుకుతూ ఆకట్టుకుంటున్నాయి. – సోన్